# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు




అగ్రికల్చర్ ఎమర్జెన్సీ అండ్ ఆల్టర్నేటివ్ యాక్షన్ ప్లాన్ | 2


సంపుటి : 01 | సంచిక : 275 | వరంగల్ | బుధవారం, 05 ఆగస్టు 2026 | పేజీలు : 02




# ప్రత్యేక అలంకరణలో రేణుకా ఎల్లమ్మ తల్లి

**పాలకుర్తి వాణి, జనగామ** : జనగామ పట్టణం మూడో వార్డు పరిధిలో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఆషాడమాసం మూడో మంగళవారం సందర్భంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కి నిమ్మ కాయల మాలలతో ప్రత్యేక అలంకరణ చేశారు. ప్రకృతి ప్రసాదమైన నిమ్మకాయలో శుద్ధి,రక్షణ శుభ శక్తులు ఉంటాయని, అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించితే ఆరోగ్యం ఐశ్వర్యం ,శుభానికి ప్రతికగా భావిస్తారు.దృష్టి దోషాలు పోతాయని,శాంతి కలుగుతాయని భక్తుల నమ్మకం.భక్తులు అమ్మవారికి కుంకుమ పూజా అర్చనలు చేసి నైవేద్యాన్ని సమర్పించారు. ఈ కాలంలో అంటు వ్యాధులు తగ్గాలని,ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, పంటలు బాగా పండాలని వేడుకొన్నారు. ఆలయ పూజారి మారుపాక శ్యాంప్రసాద్ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం మహిళలు ఆషాడ మాసం గోరింటాకు వేడుకలను ఆనందోత్సవాలతో నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు దూడల శోభారాణి, లగిశెట్టి పద్మావతి, దోసపాటి శ్రీలక్ష్మి, లోనే మంజుల, రాంపురం అనిత,పోగుల కవిత,తూంకుంట్ల విజయ, కొలనుపాక సునీత, సంబోజు జ్యోతి, బైరగోని సుజాత,మినులాపురం శోభా,అంబటి సుజాత, నిషిత, స్వాతి, వీణ, భాగ్య,ఆలేటి పద్మ, రేణుక, ప్రవీణ, కళావతి, సత్తైమ్మ,బండోజు సరళ, భోగ రజిని తదితరులు పాల్గొన్నారు.






WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745







# అగ్రికల్చర్ ఎమర్జెన్సీ అండ్ ఆల్టర్నేటివ్ యాక్షన్ ప్లాన్–2026

**జనగామ, పాలకుర్తి వాణి :** పీఎం ధన్‌ధాన్య కృషి యోజన (PMDDKY) అమలులో ప్రతి మండలం, ప్రతి గ్రామానికి ప్రత్యేకమైన సూక్ష్మ ప్రణాళిక (మైక్రో ప్లానింగ్) రూపొందించి, నిర్దేశించిన లక్ష్యాలను ఆరు సంవత్సరాల వ్యవధిలో సాధించేలా కార్యాచరణ చేపట్టాలని కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖ (ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ & జపాన్ విభాగం) జాయింట్ సెక్రటరీ, కేంద్ర నోడల్ అధికారి బల్దేవ్ పురుషార్థ అధికారులకు సూచించారు. మంగళవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధ్యక్షతన ఈ పథకంపై జిల్లాకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో వ్యవసాయం, అనుబంధ రంగాలు, నీటి వనరులు, పంటల విధానం, మార్కెటింగ్, ప్రభుత్వ పథకాల అనుసంధానం, తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు పవర్



పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. డీఏఓ అంబికా సోనీ, డీఆర్డీఓ భాస్కర్, ఏపీడీ నూరుద్దీన్, డీవీహెచ్ఓ మురళీధర్ రావు, మత్స్య శాఖ అధికారి రాణా ప్రతాప్, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రమ్య, సీపీఓ చినకోట్యా నాయక్, ఎల్డీఎం ప్రతిభ, చేనేత, జౌళి శాఖ అధికారి బాబు, సర్వే & ల్యాండ్స్ ఏడీ మన్యంకొండ, నీటి పారుదల శాఖ ఎస్ఈ సీతారాం, ఇతర సంబంధిత అధికారులు, వ్యవసాయ శాఖ ఏడీఏలు, ఎంఏఓలు, ఉద్యాన వన శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలి

**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి :** ప్రజా పంపిణీ వ్యవస్థ మెరుగుపరచాలని కోరుతూ సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పాలకుర్తిలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. 16 రకాల నిత్యవసర సరుకులు రేషన్ కార్డుతో అందించాలని కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సింగారపు రమేష్, సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బుక్య చందునాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా 10న జైల్ భరో నిర్వహిస్తున్నామన్నారు. కార్మిక సోదరులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.






## రంగు మురళి గౌడ్ కుటుంబానికి పరామర్శ

**పాలకుర్తి వాణి, పెద్ద వంగర :** పెద్ద వంగర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కొరిపల్లి గ్రామ సర్పంచ్ రంగు మురళి గౌడ్ మాతృమూర్తి రంగు వినోద ఇటీవల అకాల మరణం చెందడంతో మంగళవారం తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాన్ల తిరుపతి రెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా దివంగత రంగు వినోద చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించిన తిరుపతి రెడ్డి, రంగు మురళి గౌడ్‌తో పాటు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బానోత్ గోపాల్, సీతారాం, తొర్రూరు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సంతోష్, మేరుగు మల్లేశం గౌడ్, మండల సీనియర్ నాయకుడు హనుమానుల నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పుస్కూరి శ్రీనివాస్ రావు కుటుంబాన్ని పరామర్శించిన అనుమాండ్ల తిరుపతి రెడ్డి

పాలకుర్తి వాణి, పాలకుర్తి : పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పిటిసి సభ్యులు పుస్కూరి శ్రీనివాసరావు మాతృమూర్తి ప్రమీలమ్మ మృతిచెందగా తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి వెంట పాలకుర్తి మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, పాలకుర్తి వార్డు సభ్యులు కామారపు సునీల్,తొర్రూరు మండల మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్, మెరుగు మల్లేశం గౌడ్, సీనియర్ నాయకులు హనుమాన్ల నరేందర్ రెడ్డి ఉన్నారు.

## సావిత్రిని పరామర్శించిన తిరుపతిరెడ్డి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కామారపు సునీల్ అత్త పెద్దూరి సావిత్రి ఇటీవల జరిగిన బస్సు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఒక చేతిని కోల్పోయారు. ఆసుపత్రిలో చికిత్స పూర్తి చేసుకుని ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సావిత్రి ని తోరూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాన్ల తిరుపతి రెడ్డి పరామర్శించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గ ముఖ్య నాయకులు పాలకుర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు కమ్మగాని నాగయ్య గౌడ్, పాలకుర్తి మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరి భార్గవ్ గారు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుముల అంజి రావు, తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు బసవ మల్లేశం, సుంచు సంతోష్ గారు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమాన్ల నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341